# సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం,అక్టోబర్ 27: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో కరువు, కర్ఫ్యూలు లేకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. రైతులు తలెత్తుకొని సగౌరవంగా బతుకుతున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ హ యాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. పార్టీలోకి నూతనంగా చేరేవారికి సముచిత గౌరవం ఇవ్వాలన్నారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం బీఆర్‌ఎస్ శ్రేణులకే ఉన్నదన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ మ ల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, నాయకులు రమేశ్, లక్ష్మ ణ్, ప్రభు, విఠల్, శేరిమల్లారెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.



ఈదులనాగులపల్లిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# పదేండ్లలో 60 ఏండ్ల అభివృద్ధి

### ప్రచార రథాన్ని ప్రారంభించిన ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబరు 27 : తెలంగాణ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పదేండ్లలో 60 ఏండ్ల అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతాప్రభాకర్ అన్నారు. శుక్రవారం పోతిరెడ్డిపల్లిలోని సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందతున్న రాష్ట్రంగా దేశంలో నిలిచిందన్నారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ని అత్యధిక స్థానాల్లో గెలిచి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టీఎన్జీవోస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మమిళ్ల రాజేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, నాయకులు ఆత్మకూర్ నగేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింహులు, నగేష్, ప్రభుగౌడ్, జలేందర్‌రావు, విఠల్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన చింతా ప్రభాకర్

# ఉప సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే

జిన్నారం, అక్టోబర్ 27: కొన్ని రోజులుగా సూరారంలోని నారాయణ దవాఖానలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న జిన్నారం ఉప సర్పంచ్ నీలం సంజీవ్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశంగౌడ్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి నాయకులు రాజేశ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ రమేశ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం


నారాయణఖేడ్, అక్టోబర్ 27: నారాయణఖేడ్ మండలం చల్లగిద్ద తండాలో బంజారా సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు శుక్రవారం బహుమతులను ప్రదానం చేశారు. ఇందులో భాగంగా టోర్నీ విజేతగా నిలిచిన చల్లగిద్ద తండా జట్టుకు రూ. 11,111లు, ద్వితీయ స్థానంలో నిలిచిన నాగల్‌గిద్ద మండలం గోప్యానాయక్ తండా జట్టుకు రూ. 5,555ల నగదు బహుమతులను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌చౌహాన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు యువకుల మధ్య సత్సంబంధాలను పెంపొందించే ఉద్దేశంతో బంజారా సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజునాయక్, రవి, సంతోష్, మోహన్, సంపత్‌నాయక్ పాల్గొన్నారు.



విజేత జట్టుకు నగదు బహుమతిని అందజేస్తున్న రమేశ్‌చౌహాన్

# చింతా ప్రభాకర్ గెలుపునకు కృషి చేయాలి

సదాశివపేట, అక్టోబర్ 27: రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపుకోసం ఐక్యతతో కృషి చేయాలని పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం పిలుపునిచ్చారు. గురువారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో లోపలికోట, సిద్ధాపూర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని, కులబాంధవుడైన చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ నెల 29న పట్టణంలో నిర్వహించే పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండురవికుమార్, బిట్ల ప్రేమ్‌కుమార్, రుద్రమాణయ్య, గంజి రమేశ్, లక్ష్మణ్, బుస శేఖర్, భిక్షపతి, హనుమాన్, లోపలికోట రామకృష్ణ, గడీల ప్రభాకర్, సంజీవ్, గుణాల నర్సింగ్‌రావు, మద్దెల రమేశ్, ఆంజనేయులు, మనోహర్ పాల్గొన్నారు.



పద్మశాలీల ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



ఎఫ్‌ఐఆర్ నమోదును వివరిస్తున్న ఎస్సై మహ్మద్ గౌస్

# పోలీసు విధులపై అవగాహన

కొల్చారం, అక్టోబర్ 27: కొల్చారం పోలీస్ స్టేషన్‌లో అమర వీరుల సంస్మరణలో భాగంగా శుక్రవారం 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎస్సై మహ్మద్ గౌస్ కొల్చారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు పోలీసుల విధులు, కేసుల నమోదు, చట్టాల గురించి వివరించారు. అలాగే ఆపద వచ్చినప్పుడు పోలీసుల సహాయం ఏ విధంగా అడగాలనే విషయమై వివరించారు.

# బెల్ట్ షాపుపై దాడి.. మద్యం పట్టివేత

చిలిపిచెడ్, అక్టోబర్ 27: మండలంలోని చిట్కుల్ గ్రామంలో లక్ష్మీనర్సింహా కిరాణం షాపుపై పోలీసులు శుక్రవారం ఆకస్మికంగా దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన 7.38 లీటర్లు మద్యం (రూ.8,118 విలువ)పట్టుకున్నట్లు ఎస్సై షేక్ మహబుబ్ తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన జోగిపేట రమేశ్, షాపు యాజమనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# తనిఖీల్లో రూ.3 లక్షలు పట్టివేత

తూప్రాన్, అక్టోబర్ 27: సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.3లక్షల నగదును తూప్రాన్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. తూప్రాన్ మార్కెట్‌లో మాసాయిపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ రూ.3 లక్షల నగదును తరలిస్తుండగా వాహన తనిఖీల్లో భాగంగా గుర్తించారు. సరైన ఆధారాలు చూపని కారణంగా నగదును సీజ్ చేసి, రసీదును అందజేసినట్లు ఎస్‌ఐ శివానందం తెలిపారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, పక్కన ఎంపీపీ, జడ్పీటీసీలు

# 30న ఖేడ్‌లో సీఎం సభను సక్సెస్ చేయాలి

- పార్టీ శ్రేణులకు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు పిలుపు

పెద్దశంకరంపేట, అక్టోబర్ 27: నారాయణఖేడ్‌లో ఈనెల 30న నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఆసూరి మురళీపంతులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ నుంచి అధిక సంఖ్యలో యువకులు, మహిళలు పెద్దలను ఖేడ్‌లో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సభకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు చూసి తెలంగాణలో మూడోసారి బీఆర్‌ఎస్ అత్యధిక సీట్లు సాధించి ఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డి, సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టుడు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాలకు, అభివృద్ధి, సంక్షేమం పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో చూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి రమేశ్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, మానిక్‌రెడ్డి, దామోదర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతా ప్రభాకర్‌కే మా మద్దతు

సదాశివపేట, అక్టోబర్ 27: రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ, బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే తమ మద్దతు ఉంటుందని బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్‌ను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి చింతా ప్రభాకర్ అని, తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజాసేవ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, నాగ్సాన్‌పల్లి గ్రామ ఉపాధ్యక్షుడు కృష్ణ, నర్సింహులు, ఆంజనేయులుగౌడ్, భిక్షపతి, రవి, శ్రీరాం, మల్లేశం, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్‌ను కలిసిన బీసీసెల్ నాయకులు

# విద్యార్థులకు వర్క్‌బుక్స్ పంపిణీ

వెల్దుర్తి, అక్టోబర్ 27: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి జీఎంఆర్ సంస్థ ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నదని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం 'జ్ఞానంతో ఆనందం' వర్క్‌బుక్స్‌ను పాఠశాల హెచ్‌ఎం నవీన్, ఉపాధ్యాయురాలు ఉదయశ్రీలతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పలు రకాల మౌలిక వసతుల కల్పన, విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని వెల్లడించారు.